## ఈ-వ్యర్థాల పునరుత్పత్తితోనే మానవ మనుగడ : మంత్రి టీజీ భరత్



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రిక్ వస్తువుల అవస్యకత కీలకమంగా మారిందని అయితే అవి మానవ మనుగడకు పర్యావరణానికి అంతే హాని చేకూరుస్తాయని వాటిని పునరుత్పత్తిద్వారా పునర్వినియోగం చేసుకుంటేనే మానవ మనుగడ సాధ్యమని రా ష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-చెక్ (ఎలక్ట్రిక్ వ్యర్థాలు పునర్వియోగం) అంశంపై కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు అధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రతే ్యక కార్యక్రమాలకు మంత్రి టీజీ భరత్. జేసీ బి నవ్య హాజరయ్యారు. ముందుగా అవరణలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ వ్యర్థాల స్టాల్స్‌ను పరిశీలించి, అనంతరం కౌన్సిల్ హాల్‌లో



పారిశుధ్య తనిఖీదారులు, శానిటేషన్ సెక్రెటరీలతో సమావేశానికి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా.కె విశ్వేశ్వర్‌రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ ఈఈ పివి కిశోర్‌రెడ్డి, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్వో వెంకటలక్ష్మి, కార్పొరేటర్ కురుభ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నుంచి సంపద సృష్టించేందుకు కృషిచేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**కొత్తపల్లె, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** వ్యర్థాల నుంచి సంపద సృష్టించేందుకు ప్రతిఒక్కరు తమవంతు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛంధ్రా -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుండి ప్రతి నెల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈమాసంలో ఎలక్ట్రానిక్ వ్యర్థపదార్థాలను ఎక్కడంటే అక్కడ పారవేయకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌లలో అందజేయాలని దానికి అక్కడి వారు వెలకట్టి నగదు అందజేస్తారన్నారు. 10 వేల జనాభా దాటిన గ్రామ పంచాయితీల్లో ఆరు మున్సిపాలిటిల్లో ఆర్‌ఆర్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ప్రతిఒక్కరు తమ ఇంటి పరసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రహదారులు ప్రభుత్వ కార్యాలయాలు తమవిగా భావించి శుభ్రతగా ఉండేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జానాలగూడంలో తమకు స్థలాలు, పొలాలు ఇవ్వాలని జానాలగూడెం వాసులు ఆమెను కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చింతామణి, తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడిఓ మేరీ డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, ఎంపీపీ కుసుమలత, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి, ఏపీఓ విమలమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జుబేర్, పలుశాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ బాధితుల పాలిట సంజీవని.. స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్..!

**- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి టీజీ భరత్**









**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** క్యాన్సర్ బాధితుల పాలిట సంజీవని క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్‌లు అన్నారు. శనివారం కర్నూలు జీజీహెచ్‌లో అత్యాధునిక స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌ను మంత్రి టీజీ భరత్‌తో కలిసి ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్. ఆసుపత్రిలో కోట్ల రూపాయలతో అందుబాటులోకి తెచ్చిన లీనియర్ ఆక్సినేటర్, సిటి సిమ్యులేటర్‌లను, అపరేషన్ థియోటర్‌కాంప్లెక్స్, మెడికల్ అంకాలంజి వార్డులను మంత్రి ప్రారంభించారు. పెషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అందుతున్న వైద్యసేవల గురించి మంత్రి తెలుసుకున్నారు. వెనకబడిన కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలు క్యాన్సర్ వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కర్నూలుకు ఈ ఆసుపత్రిని కేటాయించింది. 200 పడకల సామార్థ్యం గల ఈ ఆసుపత్రిని రూ.120 కోట్లతో కేంద్రం, రాష్ట్రాల భాగస్వామ్యంతో కట్టేందుకు 2019లో శంఖుస్థాపన చేశారు. ఆ తరువాత అదికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఐదు సంవత ్సరాలు తాత్సారం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజారోగ్యవిషయంలో వైకాపా ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తుంది. ఇందులో భాగంగానే కర్నూలు క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అత్యాధునిక వసతులతో అందుబాటులోకి తెచ్చాం. సర్జికల్ మెడికల్ రెడియాలజి, అంకాలజీ తదితర విభాగాలను పటిష్టం చేశాం. మౌలిక వసతుల కొరత లేకుండా చేశాం. త్వరలోనే పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బందిని నియమిస్తాం. ఖరీదైన క్యాన్సర్ చికిత్సను ఉచితంగా అందించే ఈ ఆసుపత్రి రాయలసీమతో పాటు సమీపంలోని తెలంగాణ, కర్నాటక ప్రజలకు ఉపయోగకరం. సిబ్బంది కొరత ప్రభావం పడనీయకుండా అసుపత్రిలో అన్నిరకాల వైద్యసేవలను అందిస్తున ్న వైద్యులకు అభినందనలు. అలాగే ఆసుపత్రిలో హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలను కూడ అందించేలా చూడాలి. పెషెంట్లకు వారి సహాకులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలతో పాటు 30 అంశాల ప్రణాళికను పకడ్బందిగా అమలు చేయాలని జీజీహెచ్‌లో అవసరమైన ఐపి బ్లాక్ నిర్మిస్తాం, నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్‌ను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తాం. అలాగే ఆధోని మెడికల్ కళాశాలను అన్ని వసతులతో వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకువస్తాం. జీజీహెచ్‌లో మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారధితో కలిసి సూపర్ స్పెషాలిటి వైద్యశాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య..!

**- దాదాపు రూ.30లక్షల దాకా అప్పులు ఉన ్నట్లు సమాచారం..**



**వెల్దుర్తి, ఏప్రిల్19, ప్రభాతవార్త** మండలంలోని రామళ ్లకోట గ్రామానికి చెందిన రైతు మీసాలదొడ్ల మద్దిలేటిస్వామి శుక్రవారం గ్రామసమీపం లోని పొలంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆరైతును కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో వెల్దుర్తి సిహెచ్‌సికి తీసుకువచ్చారు. వైద్యులు వైద్యసేవలు అందించి మెరుగైన వైద్యసేవలకై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే అక్కడ కోలుకోలేక శనివారం సాయంత్రం రైతు మీసాల దొడ ్లమద్దిలేటి స్వామి(70) మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.కుటుంబసభ్యుల వివరాల మేరకు ఆ రైతు తనకున్న 1 ఎకరా పొలంతో పాటు మరో3 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగుచేసుకుంటూ భార్య,కుమారుడు, ముగ్గురు కుమార్తెలను పోషించుకుంటున్నాడు. కుమారుడు రామళ్లకోటలోనే గ్రామసేవకుడుగా పనిచేస్తున్నాడు. ఇక కుమార్తెలకు వివాహం చేశాడు. కుటుంబ ఖర్చులు,గత 3 సంవత్సరాల నుంచి పంటలు పండక పంటల సాగుకై చేసిన అప్పులు వడ్డీలు పెరిగి దాదాపు రూ.30లక్షలకు చేరుకున్నాయని కుటుంబసభ్యులు తెలిపారు.ఇక ఈ అప్పు ఎలా తీర్చాలో అని గ్రామసమీపంలోని పొలాల్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు.ఈ రైతుకు భార్య మహేశ్వరమ్మ,కుమారుడు మద్దయ్యనాయుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## సమాధిపై యేసు జయం.. మరణంపై క్రీస్తు విజయం..!

**- క్రైస్తవ విశ్వాసమునకు పునాది 'పునరుత్థానము'**



**కోసిగి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** "ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరికి ఆదివారం పునరుత్థానం(ఈస్టర్) పండుగ... పునరుత్థానం అనగా మరణించి తిరిగి లేచుట...మానవుల పాపాల కోసం సిలువపై మరణించిన యేసుక్రీస్తు సమాధిపై జయం పొంది మరణంపై విజయం సాధించిన రోజే ఈస్టర్. అందుకే ప్రతి క్రైస్తవుడికి చావంటే భయం లేదు. క్రైస్తవుల విశ్వాసానికి పునాది ఈ పునరుత్థానము. ప్రపంచంలో మూడు రకాల సమాధులు ఉన్నాయని క్రైస్తవుల నమ్మకం. ఇందులో ఒకటి శవసమాది, రెండు జీవసమాధి, మూడు ఖాళీసమాధి. మరణించిన వారిని పాతిపెట్టడం శవసమాధి...ప్రాణంతో సమాధిలోకి వెళ్లే వారిది జీవసమాధి...ఇక మూడవ సమాధి ప్రపంచంలో ఎక్కడ లేదు. అది కేవలం యేసుక్రీస్తుదేనని ప్రపంచ క్రైస్తవుల ప్రగాఢ నమ్మకం, విశ్వాసం. అందుకే యేసుక్రీస్తు స్వయాన తానే ఇలా చెపుతున్నాడు.. "నేనే పునరుత్థానంను, జీవమునై ఉన్నాను, నాయందు విశ్వాసం ఉంచువారు మరెన్నటికి చనిపోరు"" అన్నది ఈ పునరుత్థానంలో ఉన్న సూక్ష్మ సందేశం"..

**దీనిని ఓ సారి బైబిల్ పరంగా పరిశీలిస్తే..**

గుడ్‌ఫ్రైడే రోజు అంటే శుక్రవారం సిలువపై మరణించిన యేసు దేహాన్ని తనకు ఇమ్మని ఆ దేశపు సంపన్నుడైన అరిమతయి యేసేపు అనే వ్యక్తి ఆ దేశపు న్యాయమూర్తి పిలాతును అడుగుతాడు. ఆయన అనుమతితో యేసు దేహాన్ని సిలువనుండి క్రిందికి దించి సన్నపు నారాబట్టతో చుట్టి కొత్తగా చేసిన రాతి సమాధిలో ఉంచుతారు. ఇది గమనించిన రోమా సామ్రాజ్యపు అధికారులు రాతి సమాధికి అడ్డంగా ఒక పెద్ద బండరాయి ఉంచి దానికి బలమైన గొలుసులతో బంది చేసి ఆ సమాదిని సీజ్ చేసి సీల్ వేస్తారు. అయితే మూడవ రోజు ఆదివారం తెల్లవారుతుండగా మగ్దలేనే మరియ, యోహన్న, యాకోబు తల్లి మరియ మరి కొంత మంది స్త్రీలు తాము తెచ్చుకున్న సుగంధ ద్రవ్యములను తీసుకొని యేసు దేహం ఉంచుబడిన సమాధి వద్దకు వెళ్లారు. అయితే అక్కడ సమాధి ముందర రాయి దొర్లింపబడి ఉండుట చూసి లోపలికి వెళ్లి చూడగా అక్కడ యేసుదేహం వారికి కనిపించలేదు. దీంతో ఆందోళన చెందుతూ అక్కడే నిలిచి ఉన్న సమయంలో ప్రకాశవంతమైన వస్త్రములు ధరించిన ఇద్దరు మనుషులు వారి వద్దకు రావడంతో ఆ స్త్రీలు భయపడి తమ ముఖాలను నేల మోపారు. "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు. ఆయన ఇక్కడ లేడు సమాధి నుండి లేచి ఉన్నాడు. మరణంపై విజయం సాధించాడు" అని చెప్పారు. అంతేకాక ఆయన బ్రతికున్న సమయంలో "పాపిస్టులైన మనషుల చేతికి దేవుని కుమారుడు అప్పగింపబడి, సిలువ వేయబడి, మూడవ దినమున లేవ వలసి" ఉన్నదని మీతో చెప్పిన మాట జ్ఞాపకం చేసుకోమని ప్రకాశమైన ఆ ఇద్దరు వ్యక్తులు పలికారు. దీంతో ఆ స్త్రీలు అత్యానంద భరితులై తిరిగి వెళ్లి జరిగిన సంఘటనను యేసుక్రీస్తు శిష్యులైన 11మందికి చెప్పారు. అయితే ఆ స్త్రీల మాటలు వారికి వెర్రితనంగా కనిపించాయి. కానీ యేసుకు అత్యంత ఇష్టాను సారమైన శిష్యుడు పేతురు పరుగెత్తుకుంటూ వెళ్లి సమాధిలోకి తొంగి చూడగా అక్కడ యేసు బట్టలు మాత్రమే కనిపించాయి. ఈ సంగతులను తోటి శిష్యులకు చెప్పుతుండగా మరణం నుండి లేచిన యేసు వారి మధ్యలో నిలువబడి "మీకు సమాధానం కలుగును గాక"" అని వారితో పలికాడు. అందుకు వారు భయాభ్రాంతులై భూతం తమకు కనపడేనని తలంచారు. అందుకు ఆయన "మీరెందుకు కలవర పడుతున్నారు. మీ హృదయంలలో సందేహం పుట్టనేల నేనే యేసును అనుటకు నా చేతులను, పాదములను చూడండి" అని చెప్పాడు. అయితే..

• వివరాలు 2లో

## ప్రజల సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర విజయవంతం చేయగలం

- స్థానికంగా ఉన్న వేస్ట్‌ను సేకరించడంతోపాటు ప్రజల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన మంత్రి
- 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని చేపడతాం



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్19, ప్రభాతవార్త:** మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పౌరులుగా మనందరి బాధ్యత అని రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లె పట్టణంలో స్థానిక గ్రామ పంచాయతీ కారా ్యలయం నందు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాడైపోయిన మొబైల్ ఫోన్లు, టీవీలు, వైర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న డస్ట్‌బిన్‌లో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వాటితో నింపారు. అనంతరం ఈ కార్య క్రమానికి విచ్చేసిన అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్‌జీవోలు, పట్టణ ప్రజలు, కూటమి నేతలు, కార్యకర్తలు ప్రతిఒక్కరు చేత మంత్రి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహి స్తున్నమన్నారు. నేటి స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఈ ఎల క్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీ సైక్లింగ్ చేయడం అనే థీమ్‌తో నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార ్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెడూ ్యస్, రీ యూజ్, రీ సైకిల్(ఆర్‌ఆర్‌ఆర్) నినాదంతో ఈ వ్యర్థ సేకరణ కేంద్రాలు ప్రారంభించి ఎల క్ట్రానిక్ (ఈ) చెత్తను తొలగించనున్నామని మంత్రి తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యూలర్ ఎకానమి సాధ్యమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, యువత అందరు కలిసి స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు, మన ఇంటితోపాటు, మన విధులతోపాటు, మన చుట్టు ఉన్నా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో నిమగ్నమై స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కల సాకారమయ్యేలా ప్రజలందరూ సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛాంధ్ర వంటి సామాజిక కార్యక్రమాలను విజయవంతం చేయగలమని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బనగానపల్లెను 90శాతం ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా తయారుచేశామని త్వరలోనే ప్రజల సహకారంతోనే వంద శాతం స్వచ్ఛ బనగానపల్లెను సాధిస్తామని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీఆంజనేయస్వామి రథోత్సవం



**ఆస్పరి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బినిగేరి గ్రామంలో వెలుగొందుతున్న శ్రీఆంజనేయస్వామి రథోత్సవం ఆలయ ధర్మకర్త బాస్కర్‌రెడ్డి, సేతువా హాన్నారెడ్డి ఆధ్వర్యంలో రమణీయంగా సాగింది. శనివారం స్వామి వారి ఆలయంలో అర్చకులు జనార్ధనస్వామి, శేషయ్యస్వామి,రంగస్వామి స్వామి వారికి అభిషేకం, పుష్పాలంకరణ, కళశస్థాపన, నవగ్రహా పూజలు, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితరు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తెల్లవారు జామున ప్రభోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథోత్సవంపై కూర్చోపెట్టి రథోత్సవాన్ని స్తానిక ఆంజనేయస్వామి దేవాలయం నుండి తిక్కతాత ఆలయం వరకు జన సందోహం మధ్య రథోత్సవ కార క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సి.ఐ.మస్తాన్‌వలి ఆధ్వర్యంలో భంధోబస్తు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి స్వామివారి పల్లకి సేవను నందికోలు సేవతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. రాత్రి 8గంటల తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్కభజన, భజన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఎం.పి.టి.సి. లక్ష్మి, గ్రామ పెద్దలు సోమన్న, వెంకటేష్ తలారి భీమన్న, చిన్నరెడ్డి, శేషాద్రినాయుడు, నారాయణప్ప, శంకరయ్య, శ్రీనువాసులు, తిక్కయ్య, తలారి సూరి, నాగరాజు, వీరేష్, ముక్కన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే:** మండల పరిధిలోని బిరిగేరి గ్రామంలో వెలుగొందుతున్న శ్రీఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమానికి హాజరయిన ఆలూరు ఎమ్మెలే బూషినే విరుపాక్షి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,. ఆయనకు సర్పంచ్ వెంకటేష్, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార క్రమంలో వైసిపి మండల బసవరాజు, సిగిళి ఎం.పి.టి.సి.రాధాకృష్ణ, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహానంది, చిన్నారెడ్డి, సోమన్న, నాయుడు, మసాల ప్రకాష్, పాల్గొన్నారు.



## యాగంటి క్షేత్రంలో ఆటో బోల్తా - మహిళ మృతి



**బనగానపల్లె, ఏప్రిల్19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి క్షేత్రంలో శనివారం సాయంత్రం ఆటో బోలా ్తపడి ఈ ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు రుద్రవరం మండలం పెద్దతంబళ్లపల్లె గ్రామానికి చెందిన పది మంది ఆటోలో శ్రీగణమద్దిలేటి స్వామి క్షేత్రానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో యాగంటిస్వామిని దర్శించుకునేందుకై వెలుతుండగా క్షేత్ర సమీపంలోని టర్నింగ్ వద్ద ఆటో అతివేగం కారణంగా ఆటో బోల్తా పడడంతో చిన్న కంబలూరు గ్రామానికి చెందిన బోయ ఈశ్వరమ్మ(40) అనే మహిళ తలకు తీవ్ర గాయాలై మృతి చెందిందన్నారు. తీవ్ర గాయాలైన భువన సాయి(5), కాశమ్మ, పెద్దక్కలను 108 వాహనంలో చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం పై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలియజేశారు.




# కోసిగిలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి..

**-వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన బిజెపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి..**
**కోసిగి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**



కోసిగిలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలను అందించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ మంత్రాలయంనియోజకవర్గ ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కుమార్ యాదవ్‌ను కోరారు..శనివారం కర్నూలులో క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభంకోసం వచ్చిన వైద్యఆరోగ్యశాఖ మంత్రిని మంత్రాలయం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి, కోసిగి మండల అధ్యక్షులు గౌళ్ల వీరారెడ్డిలుకలసి మంత్రాలయం నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు..రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గానికి 100 పడలక ఆసుపత్రిని మంజూరు చేస్తానని ప్రకటించడంతో వారు ఈ విషయంపైరాష్ట్ర మంత్రిని కలిసారు.. కాగా నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయని, ఇందులో కేంద్రబిందవు కోసిగి ఉందని, అక్కడే 100 పడకలఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్నారు..అలాగే నియోజకవర్గంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి పరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచివచ్చే పథకాలను అందించాలని కోరారు..ఇప్పటికి కొని ్న ఆరోగ్య కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేవని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిపరచాలన్నారు.. కావున నియోజకవర్గానికి మంజూరు అవుతున్న 100 పడలక ఆసుపత్రిని కోసిగిలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ వారు వినతిపత్రాన్ని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కుమార్ యాదవ్‌కు అందించారు..రాష్ట్ర మంత్రిని కలిసిన వారిలో బిజెపి నాయకులు బుల్లి లక్ష్మన్న, సీనియర్‌నాయకులు బంగారయ్య, అలవి దర్గా మహబూబ్, బుడికాంబల్ శ్రీనివాసులు ఉన్నారు..

## ఈస్టర్ పండుగ సందర్భంగా పట్టణంలో రన్ ఫర్ జీసస్ భారీ ర్యాలీ,

**ఆత్మకూరు ఏప్రిల్19 ప్రభాతవార్త :** ఈస్టర్ పండగ సందర్భంగా రాన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని ఇందిరానగర్ సి ఎస్ ఐ నుండి భారీ ర్యాలీని నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి రెవరెండ్ కలబండి ఇస్సాకు బాబు ఎస్పిజి పాలెం సీఎస్ఐ చర్చి రెవరెండ్ కలబండి త్యాగరాజు బాబులు ప్రారంభించారు ఈ ర్యాలీ కొత్త బస్టాండ్ గౌడ్ సెంటర్ మీదుగా నంద్యాల టర్నింగ్ నుండి ఎస్పిజి పాలెం చర్చి మీదుగా ఏబీఎమ్ చర్చి వరకు సాగింది అనంతరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం గురించి పాస్టర్ కలుబండి త్యాగరాజు మాట్లాడుతూ అందరూ కలిసి ఉండి ఏసు క్రీస్తు యొక్క మంచి మనసును, ఎదుటివారిని గౌరవించే విధంగా నీతిగా న్యాయంగా జీవించడం ద్వారా ఏసుక్రీస్తు ప్రభువును మహిమ పరిచిన వారం అవుతామని అన్నారు ఆర్ సి ఎం పాస్టర్ బెర్నల్డ్ మాట్లాడుతూ నేటి యువత కొంతమంది చెడు వ్యసనాలకు బానిసలై వారి యొక్క భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, యువకులు మంచి చదువులు చదివి తమ పై ఆశ పెట్టుకున్న తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని గొడవలకు దూరంగా ఉండాలని కోరారు, రన్ ఫర్ జీసస్ కమిటీ చైర్మన్ శీలం శేషు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండాలని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి చదువులు చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు ఈ కార్యక్రమము నందు పాస్టర్ రాజు మాట్లాడుతూ కరుణామయుడు అయిన ఏసుప్రభు జీవితమే త్యాగానికి చిహ్నమని తోటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం,అవధులు లేని త్యాగం ఇదే మానవాళికి జీసస్ ఇచ్చిన సందేశమని డీనరీ చైర్మన్ త్యాగరాజు అన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు రమేష్, జయరాజు సామేలు పిలోమన్,అనిల్, సుధాకర్, ఏలియా బెంజిమెన్, విజై,పెద్దలు గద్దం సత్య రాజు, ఏ బి ఎం ఫీల్డ్ ప్రెసిడెంట్ విక్టర్, ప్రసాద్ మధు,రన్ ఫర్ జీసస్ చైర్మన్ శీలం శేషు కన్వీనర్ ప్రభాకర్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి కటారి నాగన్న, ట్రెజరర్ మోహన్ రాజు, ఆర్గనైజర్స్ విద్యాసాగర్ , చంద్ర, మరియు రాజేష్ రాజు, డేవిడ్ రాజు చంద్రశేఖర్, అనిల్,నల్లగాలువా,బాపునంతపురం వద్ద రామాపురం కురుకుంద కొత్తరమాపురం భానుముకుల వెలుగోడు నుండి వందలాది మంది యువకులు పాల్గొన్నారు



## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, ఏప్రిల్19, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర ్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. స్వచ్చాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రమైన హాల హర్విలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వ్యర్థాలను ఆరు బయట వేయకుండా బుట్టలో వేయాలన్నారు. వ్యర్థాల వల్ల పారివుద్ద్యం పేరుకుపోతుందన్నారు. పారిశుద్ధ్య నివారణ కోసం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రామాంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, ఈరన్న, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

**- పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్**

**హాలహర్వి, ఏప్రిల్19, ప్రభాతవార్త;** ఇసుక అక్రమ రవాణణ చేస్తే చర్యలు తప్పవని పత్తికొండ ఆర్‌డీవో భరత్‌నాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని చింతకుంట, బాపురం, గూళ్యం గ్రామాల్లో ఆయన పర్యటించారు. చింతకుంట గ్రామంలోని సొసైటీ ఎంపీఎఫ్‌సీ గోదాము నిర్మాణణ పనులు పరిశీలించారు. నిర్మాణణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం గూళ్యంలోని వేదావతి నదిలో ఇసుక అక్రమ రవాణాపై ఆరా తీశారు. వేదావతి నది నుంచి కొంతమంది అక్రమార్కులు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. రీచ్‌లు ఉన్న చోటే ఇసుక తీసుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణణ చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం బాపురం, గూళ్యం, విరుపాపురం గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై తహసీల్దార్‌తో సమీక్షించారు. గ్రామాల్లో ఫోర్జరీ సంతకాలతో పట్టాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఫోర్జరీ సంతకాలు ఉన్న పట్టాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈయన వెంట తహసీల్దార్ నజ్మాభాను, ఆర్ఐ మహేష్, మండల సర్వేయర్ మంజులభార్గవి తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

**హాలహర్వి, ఏప్రిల్19, ప్రభాతవార్త;**

ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా వేసవికాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా జాబ్‌కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని ఎంపీడీఓ ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి కోసం మంజూరైన నిధులతో సర్పంచులు గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ నగేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణి, ఏపీఓ చక్రవర్తి, వెలుగు ఏపీఎం శివయ్య, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కొరకు రూ.25వేలు విరాళం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృది ్ధ కొరకు నంద్యాలకు చెందిన పాయకట్టు లక్ష్మినారాయణస్వామి వారి కుటుంబ సభ్యులు అమ్మవారి మీద ఉన్న భక్తితో తమ వంతు విరాళంగా రూ.25వేలు నగదును ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. ఈ మేరకు దాత కుటుంబ సభ్యులచేత ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహింపజేశారు. తదనంతరం ఆలయం తరుపున దాత కుటుంబ సభ్యులను శాలువతో తగు విధంగా సత్కరించారు.

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ పట్ల హర్షం

**దేవనకొండ, ఏప్రిల్19, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ పట్ల దేవనకొండ మాజీ సర్పంచ్ బత్తిన ఉచ్చీరప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీకి కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ నెరవేరిందన్నారు. ఎస్సీ వర్గీకరణతో 59 ఉప కులాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నారని, నేటితో ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఎస్సీల కోరిక నెరవేర్చాడని తెలిపారు.

## సమాధిపై యేసు జయం..మరణంపై క్రీస్తు విజయం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** శిష్యులు సందేహంతో ఇంకా నమ్మకుండా ఆశ్చర్యపడుతుండగా నాకు ఉన్నట్టుగా మీరు చూస్తున్న ఎముకలు, మాంసం భూతాలకు ఉండవని చెప్పుతూ తన చేతులను, పాదాలను వారికి చూపారు. అలాగే మీ వద్ద ఏమైనా ఆహారం ఉందా అని అడిగి వారు కాల్చి ఇచ్చిన చేప ముక్కలను తీసుకుని వారి ఎదుట భుజించాడు. లేఖనముల(ప్రవచనాలు) ప్రకారం క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేస్తాడని, ప్రపంచంలో ఆయన పేరిట మారు మనసు, పాపాక్షమాపణలు ప్రకటింపబడుతుందని వ్రాయబడిన దానికి మీరే సాక్షులు అని చెబుతూ చేతులెత్తివారిని ఆశీర్వాదించాడు. వారిని బేతానియా వరకు తీసుకెళుతుండగా అక్కడి నుండి ప్రత్యేకింపబడి పరలోకంనకు ఆరోహణుడయ్యాడు. ఈ ఆనందంతోనే శిష్యులు యెరూషాలేముకు తిరిగి వెళ్లి దేవున్ని ధ్యానించిన విధంగానే నేడు ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరు ఆనందంతో పరలోకానికి వెళ్లిన క్రీస్తును ధ్యానించడమే ఈస్టర్. ఈ సందర్భం క్రైస్తవులు ఆదివారం తెల్లవారు జామునే పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి మరణాన్ని జయించి పునరుత్థానుడైన సజీవుడైన యేసుక్రీస్తును గురించి ప్రచారం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ సంతోషంతో తమ ఇళ్లకు తిరిగి వెళ్తారు..

## ఆదోనిలో ఘనంగా రన్ ఫర్ జీసస్...

**ఆదోనిలీగల్, ఏప్రిల్19, ప్రభాతవార్త;** గుడ్ ఫ్రైడే వేడుకల్లో భాగంగా శనివారం ఆరాధన టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటలకు విక్టోరియాపేలో ఉన్న సీఎస్ఐ చర్చి నుంచి ప్రధాన రోడ్ల గుండా సిలువతోపాటు వందల మంది పిల్లాపాపలతో ఉల్లాసంగా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఏసీయూసీపీ అధ్యక్షులు కల్వరి కొండ ఆనందరాజు, ఉపాధ్యక్షులు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజులు మాట్లాడారు. సర్వమానవాళి పాప విముక్తి కోసం జీసస్ చేయని నేరానికి మరణశిక్ష అనుభవించారన్నారు. క్రీస్తుతో మేము సైతం అంటూ ఆయన కోసం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రేమ, శాంతి, దయ, సమాధానాలతో పాటు ప్రతిఒక్కరూ సంతోషంగా జీవనం గడపాలన్నారు. ఆధ్యాత్మిక శక్తి లేకపోతే మానవ మనగుడ కూడా అసాధ్యమన్నారు. ప్రజలు రోడ్ల కుండా ఆర్‌సీఎం చర్చి చేరుకుని రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం హాజరైన వందలాది మందికి ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో అల్పాహార విందును ఏర్పాటు చేశరు. ఈ కార్యక్రమంలో సంఘాల పాస్టర్లతో పాటు దాదాపు 900 మంది పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు

**బేతంచెర్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త:** పట్టణంలోని క్రైస్తవ మత బోధకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ రా ్యలీని సేవకులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ఏసు క్రీస్తు నామస్మరణ చేయడం జరిగింది. ఏసుక్రీస్తుకు శిలువ వేసిన తరువాత మూడవ రోజు మరల జన్మించడం గురించి పలువురిలో పలు సందేహాలు ఉన్నాయని కేవలం సేవకుల కోసమే జీసస్ పాపపరిహారార్థం శిలువ వేయించుకోవడం జరిగిందని మతబోధకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు ప్రసాద్, సేవకులు వేణుగోపాల్, పలువురు ఫాస్టర్లు, సేవకులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు పూత దశలో జాగ్రత్తలు పాటించాలి

**కొత్తపల్లె, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మామిడి సాగుచేస్తున్న రైతులు కోత దశలో జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు ఉద్యానశాఖ అధికారి కె చందన రైతులకు సూచించారు. ఆమె శనివారం మండలంలోని దుద్యాల గ్రామంలో మామిడి తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలి వాన వల్ల మామిడి కాయలు రాలిపోయాయన్నారు. మిగిలిన వాటిని కాపాడుకునేందుకు 19-19-19 5 గ్రాముల లీటరునీటికి పిచికారి చేసుకోవాలన్నారు. కాయలకు దెబ్బతగలకుండా జాగ్రత్తగా డాపోలిహార్వేస్టర్లతో కోతలు చేయడం ద్వారా మంచి ధరలు సాధించవచ ్చన్నారు. మిరప మరియు కూరగాయాల పంటలు అధిక వర్షాలకు గురయినప్పుడు ముందుగా పొలం నుండి నీటిపంపాలన్నారు. ఉల్లిపంటలో గడ్డల కుళ్ల నివారించడానికి కార్బొడిజం ఒక గ్రాము లీటర్‌నీటికి చొప్పున మొక్కల పొదల్లో పోయాలన్నారు. ఇప్పటికే కోతలు చేపట్టినట్లయితే కుళ్లిన గడ్డలను వెంటనే తీసివేయాలని సూచించారు. అనంతరం శుక్రవారం గాలికి రాలిపోయిన మామిడికాయలను పరిశీలించారు. ఈకార్య క్రమంలో దుద్యాల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శేషు, రైతులు పాల్ ్గన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ప్రాణవాయువును పెంపొందించుకుందాం

**- మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్**

**బేతంచెర్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త:** స్వర్ణా ్ంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ప్రాణవాయువును పెంపొందించుకునేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అలాగే పలువురు ఇంటి యజమానులకు, షాప్ యజమానులకు పారిశుద్ధ్య కార్మికులు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వస్తువులను వేరుచేసి ఇవ్వాలని తెలియజేశారు. అలాగే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అలాగే నగర పంచాయతీ కార్యాలయం నందు ఈ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపిడివో ఫజిల్ రహిమాన్, వైద్య సిబ్బంది, కౌన్సిల్ సభ్యులు, ఆశావర్కర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యం.యల్.సి బిటినాయుడును సన్మానించిన వెల్దుర్తి మండల వాల్మీకి నేతలు

**వెల్దుర్తి,ఏప్రిల్19,ప్రభాతవార్త :** యం.యల్.సి బిటి.నాయుడును శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో వెల్దుర్తి మండల వాల్మీకి సంక్షేమసంఘం అధ్యక్షులు వి.యం.గోపినాథ్‌నాయుడు ఆధ్వర్యంలో మండల వాల్ ్మకి నేతలు శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్సీగా రెండోసారి ఎన్నికైన బిటి నాయుడు ఎంతో ఉన్నత సేవా భావాలున్న నాయకుడని వెల్దుర్తి మండల వాల్మీకి నేత గోపినాథ్‌నాయుడు అన్నారు.వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వంతో చర్చించాలని ఆయన మండల నాయకులతో కలిసి ఎంఎల్‌సి బిటినాయుడును కోరారు.అదేవిధంగా తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ సైతం ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి నేతలు సూదేపల్లి జయరాముడు,సిద్దనగట్టు వెంకటేశ్వర్లు,బోయపాటి శ్రీనివాసులు,పూలరాముడు,రామక్రిష్ణ,హరిక్రిష్ణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ గోకులపాడులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

**కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కల్లూరు మండలం ఏ గోకులపాడు గ్రామంలో స్వచ్ఛంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా సెట్కూరు సీఈఓ వేణుగోపాల్‌తో పాటు కల్లూరు డిప్యూటి ఎంపీడిఓ నగేష్ ఆద్వర్యంలో కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వల శుభ్రత, రోడ్లపక్కన, స్కూల్ వద్ద, టెంపుల్ వద్ద మరియు పబ్లిక్ స్థలాల్లో చెత్త చేదారం లేకుండా ప్లాస్టిక్ నిషేధించేలా చేయాలి, అలాగే వారి వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం మరియు సంరక్షణపై ప్రతి గ్రామపంచాయితీ, మేజర్ పంచాయితీల్లో ప్లాస్టిక్ నిషేధిత పంచాయితీలుగా కార్యక్రమం చేపట్టాలని సిబ్బందికి మరియు గ్రామస్థులకు తెలిపారు. సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్ ్గన్నారు.

## ఈ వ్యర్థాల వల్ల పర్యవరణంకు హనికరం

**గోనెగండ్ల,ఏప్రిల్,19,ప్రభాతవార్త**

ఈ-వర్థాల వల్ల పర్యావరణంకు హనికలుగుతుందని ఎంపీడీవో మణిమంజరి,ఈవోఆర్‌డీ అనంతశయన, కార్యదర్శిసతీష్ అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర కింద పంచాయతీ కార్యాలయం ఎదుట ఈ -వ్యర్థాలసేకరణను అధికారులు చేపట్టారు.గ్రామస్థులు నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మణి మంజరి మాట్లాడుతూ ఈ-వ్యర్థాలను అనగా విద్యుత్ పరికరాలు,ఎలక్ట్రానిక్ వస్తువులు అని అర్థం.ఇవి విషూరితమైన రసాయనాలు ఇది వేడిక్కిన్నప్పుడు వాతవరణంలో విషపూరిత రసాయణాలు విడుదల అవుతాయని ఈ పరికరాలలో కనిపించే సీసం, జింక్,బేరియమ్,మొదలైనవి మానవ ఆరోగ్యానికి హని కలిగిస్తాయని అన్నారు. ఇలాంటి వస్తువులు ఇంట్లో వాడకుండా నిరుపయోగంగా ఉంటే వాటిని తీసుకువచ్చి గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఇవ్వాలని కోరారు. సర్పంచ్ హైమావతి,మలాంగ్,అనిల్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్-2025 ఫలితాల్లో ఎస్ ఆర్ కళాశాల ప్రభంజనం

**కర్నూలు విద్య, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ-2025 ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇంచార్జ్ టి రఘువీర్, డీన్ కిరణ్‌కుమార్ తెలిపారు. వివిధ కేటగిరిలో జాతీయస్థాయిలో ఆల్ ఇండియా ర్యాంక్ డి శ్యాంకుమార్ 726, కె చరణ్‌కుమార్ 1667, ఎస్ జహీర్ అహమ్మద్ 4000, ఓ హేమ మహేంద్ర 12000 మరియు మరో 30 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటారు. ఈ విజయానికి కృషిచేసిన ఏజీఎం ప్రిన్సిపాల్స్‌కు మరియు లెక్చరర్‌కు బోధనేతర సిబ్బందిని టి రఘువీర్, డీన్ కిరణ్‌కుమార్ అభినందించారు. సాధారణ గ్రామీణ స్థాయి విద్యార్థులతోజాతీయస్థాయిలో టాప్ ర్యాంకు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు విద్యాసంస్థలకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన విద్యార్థులను రఘువీర్, డీన్ కిరణ్‌కుమార్ వారిని అభినందించారు. ఎస్ ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డికి జోనల్ ఇంచార్జ్ టి రఘువీర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

**అవుకు, ఏప్రిల్19, ప్రభాతవార్త :**

అవుకు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటితోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ సెక్రటరీ హరిప్రసాద్ అన్నారు. శనివారం అవుకు పట్టణ పరిధిలోని స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ప్రతి నెల మూడవ శనివారం ఒక నినాదంతో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్య ్ర క్రమంలో భాగంగా పట్టణంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి అవుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ మంద గుర్రమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే స్కాముల పార్టీ..

**ఆదోని ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కామ్ ల పార్టీ అని భారతీయ జనతా యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్ కుమార్, రవిశంకర్, నాగరాజులు అన్నారు. శనివారం బీమాస్ కూడలిలో బిజెవైయం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ మోర్చ నాయకులు అంజయ్ కుమార్,రవిశంకర్, నాగరాజులు మాట్లాడుతూ దేశభక్తి పేరుతో భారతదేశాన్ని దోచుకున్నారని అందులో ప్రధాన భూమిక కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ రాహుల్ గాంధీదే అని అన్నారు.నేషనల్ హెరాల్డ్ స్కాం ద్వారా కొన్ని కోట్లు మని లాండరింగ్ ద్వారా దారి మళ్లించారని ఆరోపించారు.ఒక్క హెరాల్డ్ స్కాం మాత్రమే కాకుండా అనేక స్కీమ్ లలో అవకతవకల ద్వారా స్కాం చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. అందుకారణంగా అనేక రాష్ట్రల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు శివ,నరసింహ, ఈశ్వర్, బిజెవైయం నాయకులు కాశి విశ్వనాథ్, బన్నీ, గోపాల్, నరసింహ, ఈరప్ప, తదితరులు పాల్గొన్నారు.



## 7వ వార్డ్ పైప్ లైన్ సమస్యను వెంటనేపరిష్కరించాలి

**: పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం**

**హుళగుంద ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హుళగుంద లోని 7వ వార్డు నందు కాలనీ లో నీటి సమస్య పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ కు కాలనీవాసులు కామా ఎస్డిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసే కాలనీ దృష్టిలో ఉంచుకొని మా కాలనీ యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కాలనీవాసులు ఉన్నారు మా కాలనీ లో గల గోపాల్ రెడ్డి పాత లైన్ పైపులైను గత 30 సంవత్సరాల కిందట వేసినది కావున ఈ పైపులైను లో వెర్లు పోయి నీళ్ళు సరిగ్గా రావడం లేదన్నారు. ఈ వెర్లను ఎన్ని సార్లు తీసిన అలాగే వస్తున్నాయి. గత నెల రోజుల నుండి మా కాలనీలలో నీళ్ళు లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలియజేశారు ఈ కాలనీ సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ సమ స్య సినిమా థియేటర్ దగ్గర నుంచి శాలి క్వార్టర్స్ దాక మరియు సచివాలయం ఎదురుగా నుండి వార్డు మెంబర్ రవి ఇంటి దాక ఈ కొత్త పైపులైను వేయించాలని కాలనీ వాసులు మరియు ఎస్ డి పి ఐ కార్యకర్తలు కోరారు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ స్పందిస్తూ త్వరగతిన మీ కాలనీ సమస్యను పై అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని కాలనీవాసులకు వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో 7 వ వార్డ్ బ్రాంచ్ అధ్యక్షులు కె.జావిద్ భాష, కార్యదర్శి సైపుల్లా, కాలనీవాసులు చంద్రశేఖర్ ,సులేమాన్, ఫయాజ్ ,ముజీబ్,జామిల్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**హోళగుంద ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** అకాల వర్షంతో రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని గజ్జహళ్లి టిడిపి సీనియర్ నాయకులు ముల్లా నబి రసూల్ సర్పంచ్ తనయుడు గిరిమల అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి గాలితో కూడిన వర్షం వచ్చిందన్నారు భయంకరమైన గాలి వాన రావడంతో పచ్చిమిరపకాయ వడ్లు తదితర పంటలు వేసుకున్న రైతులకు గింజలు కింద పడి తీవ్రంగా రైతన్నల నష్టపోయారని నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు మండలంలోని చాలా గ్రామాల్లో అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలకు అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని కోరుకోరారు



## రైతు మహబూబ్‌బాషకు ఆర్థిక సహాయం

**ఆస్పరి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** ఉరుములతో కూడిన వర్షానికి ఆస్పరి గ్రామానికి చెందిన రైతు మహబూబ్‌బాషకు చెందిన ఎద్దులు ఉరుముపడి మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ దంపతులు మూలింటి రాదమ్మ,మూలింటి రాఘవేంద్ర స్పంధించి బాషాకు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రకృతి విపత్తుల వల్ల దుదుష్టవశాత్తు పిడుగుపడి ఎద్దులు మరణించడం భాధాకరమన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగిన సాయం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఎం.పి.డి.ఓ, గీతావాణి, వీఆర్వోలు రజిని, అల్లాప్రకాష్. పంచాయితీ కార్యదర్శి విజయరాజు, ఎపిఎం జనార్ధన్ పాల్గొన్నారు.

## మాతా శిశుసంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

**చాగలమర్రి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మాతాశిశుసంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని మండల ప్రత్యేక అధికారి వెంకటేష్, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండలకేంద్రమైన చాగలమర్రిలోని 7వ అంగన్‌వాడీకేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి పంపిణీ చేస్తున్న పౌష్ఠికాహారం, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వప్రాథమిక విద్యను అభ్యసించి పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. మాతా శిశుసంరక్షణతో పాటు మాతా శిశు మరణాలు సంభవించకుండ వైద్యాధికారుల సూచనమేరకు టీకాలు వేయించాలనా ్నరు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## విధులకు డుమ్మాకొట్టిన ఉద్యోగులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా

**తుగ్గలి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** సచివాలంలో విధులకు రాకుండా దుమ్మాకొట్టిన ఉద్యోగులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని మండల పరిషత్ అధ్యక్షురాలు ర్.రామంజినమ్మ తెలిపరు. శనివారం మండల పరిధిలోని శబాష్‌పురం గ్రామ సచివాలయాన్ని ఎం.పి.పి.ఆకస్మిక తనిఖీ చేశారు. అయితే పలువురు సచివాలయ ఉద్యోగులు జి.లక్ష్మి(వి.ఆర్.ఓ.) శివనాయక్(డిజిటల్ అసిస్టెంట్), రాజ్‌పవన్‌కుమార్ (వెల్ఫేర్ అసిస్టెంట్), వర్షిని(మహిళా పోలీసు) ఎలాంటి సెలవు పెట్టకుండా గైర్హాజరు అయ్యారు. దీనిపై ఆగ్రహించిన ఎం.పి.పి. కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారించాల్సి న అధికారులు విధులకు రాకపోతే ఎలా అని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంపై స్వయంగా కలెక్టర్‌ను కలిసి వారిపై చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజు గ్రామ సభ జరపకుండా సచివాలయానికి తాళాలు కూడ వేసినట్లు ఎం.పి.పి.తెలిపారు.

## స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్రపై ర్యాలీ

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆదేశాలమేరకు శనివారం స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్రపై ఆలూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పత్తికొండ ఆర్‌డిఓ భారత్‌నాయక్, తహశీల్దారు గోవింద్‌సింగ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఇళ్లలో ఉన్న వ్యర్థపదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండ గ్రామపంచాయతీలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈ వ్యర్థాలకేంద్రంలో వేయాలన్నారు. పాతఫ్యాన్లు, మిక్సీ, టీవీలు, కూలర్‌ల వంటి వస్తువులు అందులో వేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. ర్యాలీలో డిప్యూటీ ఎంపిడిఓ ప్రభాకరరావు, టిడిపి మండల కన్వీనర్ అశోక్, నాయకులు ఆంజనేయ, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు బైక్‌లు ఇస్తే తల్లిదండ్రులదే భాధ్యత

**నందికొట్కూరు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** యువత, మైనర్ల తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పలు సూచనలు,సలహాలు చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు మైనర్లు, యువకులు బైక్‌లపై పట్టణంలో తిరుగుతు ఇష్టానుసారంగ వ్యవహారిస్తే వారితో పాటు వారి తల్లిదండ్రులను భాధ్యులను చేస్తామని,అలాగే హైవేలో చిన్న పిల్లలు సెల్ఫీలు తీసుకొంటే కేసులు నమోదు చేస్తామని,సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంతో పాటు గ్రామాలలో నేరాలు నివారించడానికి దాదాపు 120 కెమరాలు ఏర్పాటు చెయడమైందని, టౌన్‌లో అన్ని సమస్యత్మాక ప్రాంతాలలో మరియు పేకాట, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, గంజాయి ఇతర అసాంఘిక కార్యక్రమాల నివారణ నిమత్తం డ్రోన్ కెమరాలతో నిఘా పెట్టామని, వారంలో నాలుగు రోజులు పట్టణంలో డ్రోన్ ఎగరవేయడం జరుగుతుందని, ఇప్పటికి సీసీ కెమరాలు పెట్టుకోని వారికి పోటీసులు జారీ చేశామని, పాపీలాన్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా స్టేషన్‌లో అనుమానితులు, రౌడీలు, ట్రబుల్ మంగర్స్‌ల యొక్క ఫింగర్ ప్రింట్‌ను స్టేషన్‌లో తీసుకొని అన్‌లైన్ చేయబడునని సి.ఐ. తెలిపారు. స్టేషన్ నందు 24/7బ్లూ కోల్ట్ సిబ్బంది మరియు శక్తి టీం అందుబాటులో ఉంటరని, శక్తీ యాప్ ఫిర్యాదు డైల్ 100, 112 కు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పంధించి సమస్యను పరిష్కారం చేయడం జరుగుతుందని సి.ఐ. తెలిపారు.



## దెబ్బతిన్న బొప్పాయి చెట్లను పరిశీలించిన అధికారులు

**చాగలమర్రి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నవంగలి, పెద్దవంగలి గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం వీచిన గాలులతో పడిపోయిన బొప్పాయి పంటను ఉద్యానవన అధికారి శ్రీధర్, రెవెన్యూ సహాయ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఆయా గ్రామాలో ్ల దెబ్బతిన్న బొప్పాయిపంటను పరిశీలించి ప్రాథమిక అంచనాలు సిద్ధం చేశామన్నారు. పెద్దవంగలి గ్రామంలో 20 ఎకరాలు, చిన్నవంగలి గ్రామంలో50 ఎకరాల్లో పంటదెబ్బతిందన్నారు. ప్రతి రైతు పంటను పరిశీలించి 33శాతం కంటె ఎక్కువగా దెబ్బతింటే పంటనష్టం అంచనావేసి తుది నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయకులు శ్రావణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాలొన్నారు.



# బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సుడిగాలి పర్యటన

- నాలుగు రోడ్ల కూడళ్ల అభివృద్ధికి ప్రభుత్వ ఆర్కిటెక్టర్లతో చర్చించిన మంత్రి
- నిర్మాణంలో ఉన్న పలు సిమెంట్ రోడ్లు, డ్రైన్‌లపనులను పరిశీలించిన మంత్రి

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్19, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణాన్ని ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు రహదారులను విస్తరించడంతో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు శనివారం బనగానపల్లె పట్టణంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యంగా ప్రస్తుతం బనగానపల్లె పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల నుంచి స్తానిక ప్రజలకు విముక్తి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. బనగానపల్లెలో నాలుగు రోడ్ల కూడళ్లల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా రహదారులను విస్తరించేందుకు పట్టణంలోనికి ప్రవేశించే సరిహద్దు ప్రాంతాల్లో స్వాగతద్వారాలు నిర్మించేందుకు ప్రభుత్వ ఆర్కిటెక్టర్లతో మంత్రి చర్చించారు. రోడ్డు ప్రమాదాలకు తావులేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా ఈ సర్కిళ్లను విస్తరించి ట్రాఫిక్ సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని మంత్రి కోరారు. తాడిపత్రి రోడ్డు, కోవెలకుంట్ల రోడ్డు, యాగంటిపల్లెరోడ్డు, బేతంచెర్ల రోడ్డు, పాణ్యం రోడ్ల జంక్షన్ల అభివృద్ధికి త్వరితగతిన సమగ్ర ప్రణాళికలతో కూడిన నివేదిక రూపొందించి ఇవ్వాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో పూర్వం నవాబుల కాలం నుంచి పాణ్యం,యాగంటిపల్లె రోడ్లల్లో పట్టణ భద్రత దృష్ట్యా ఏర్పాటుచేసిన స్వాగత ద్వారాలు శిథిలావస్థకు చేరుకున్నాయని అయితే వాటిని యధా స్థానంలోనే ఉంచి ఆయా కట్టడాలను పాడు చేయకుండా నేటి కాలానికి అనుగుణంగా వాటికి మెరుగులు దిద్ది గత సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించాలని మంత్రి ఆర్కిటెక్‌లకు ప్రత్యేకంగా సూచనలు చేశారు.



**బనగానపల్లెలో రోడ్లు, డ్రైన్‌లను పరిశీలించిన మంత్రి :** బనగానపల్లె పట్టణంలో మంత్రి సుడిగాలి పర్యటనలో భాగంగా పట్టణంలోని నాయక్‌వాడి వీధి, బత్తులూరుపాడు, లాల్‌మసీదు వీధుల్లో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం మంత్రి పరిశీలించారు. త్వరితగతిన సీసీ రోడ్డు నిర్మాణం పూర్తిచేసి మురికి నీరు సక్రమ పద్దతిలో డ్రైనేజీలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. వీధుల్లో రోడ్డుకు అడ్డంగా ఉన్నా విద్యుత్ స్తంభాలను తొలగించి, పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్ని విద్యుత్ స్తంభాలు పాడైపోయాయి, ఎన్ని కొత్త విద్యుత్ స్తంభాలు అవసరమవుతాయో నివేదిక ఇవ్వాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరుకోవాలి.

**: కేజీబీవీ లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం**



**కర్నూలు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** భవిష్యత్తులో కష్టపడి చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ . శామ్యూల్ పాల్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు సూచించారు. కర్నూలు జిల్లా కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విషయం విధితమే. స్టేట్ ర్యాంకులు పొందిన విద్యార్థిలను శనివారం సాయంత్రము జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో శామ్యూల్ పాల్, ఏపీసి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదివితే అత్యున్నత స్థానం పొందగలరని సూచించారు. పరీక్షల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి తాము విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉండి.. వారి అభ్యున్నతికి పాటుపడతామని పేర్కొన్నారు. ఇంటర్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా వారికి చదువు చెప్పి ఇంతటి విజయాన్ని సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు కస్తూర్బా బాలిక విద్యాలయ ప్రిన్సిపల్స్ కు సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో ఈరోజు సాయంత్రం ఏడు గంటలకు ఘనంగా సత్కరించారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




**కర్నూలు విద్య, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నగరంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మేధావుల సదస్సులో మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ పాల్గొని చరిత్ర గుర్తుపెట్టుకోవాల్సిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను చదివించింది శివాజీ వంశస్థులు. దేశంలో స్వార్థరాజకీయాలు ఎక్కువ అయ్యాయన్నారు. దేశంలో ప్రతి వ్యక్తికి దేశభక్తి కలిగి ఉండాలన్నారు. అంబేద్కర్‌ను రాజ్యాంగ కర్తగా గౌరవిస్తుంది భారతీయజనతా పార్టీ ప్రభుత్వమే అన్నారు. మొదటి ప్రాధాన్యత దేశం. ఆ తర్వాత రాజకీయాలు ఉండాలి. అమెరికా అధ్యక్షుడు ట్రప్ గురించి అతని నిర్ణయాలు కొంత మంది వ్యక్తులు తప్పుగా భావించవచ్చు అతను తీసుకున్న నిర్ణయాలు అమెరికా దేశానికి లబ్దిచేకూరుతున్నాయి. ట్రప్ అన్నిదేశాల వారిని బెదిరించి తన దారిలోకి తెచ్చుకొని తన దేశ ప్రయోజనాలు కాపాడుకుంటున్నారు. మంత్రి సత్యకుమార్ ఈప్రాంతానికి చెందిన వ్యక్తిగా ఈప్రాంత అభివృద్ధికి కృషిచేస్తారని భావిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు నివారణ భాధ్యత అందరిది



**జూపాడుబంగ్లా,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తర్తూరు క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకై శనివారం ఆటో డ్రైవర్లకు అవగహాన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన రహదారుల భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగహామాన కల్పించారు. ఈ సంధర్బంగ ఆయన మాట్లాడుతు ప్రమాదల నివరణకు ప్రజలందరు భాధ్యతగా వ్యవహరించాలన్నారు.రహదారి నిభందనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించ వచ్చునని, ఆటోలు ఓవర్‌లోడ్ చేయవద్దని, అతివేగం ప్రమదాలకు కారణమన్నారు. లైసెన్స్ లేకుండ వాహానాలు నడపడం, మైనర్లు వాహానాలను తీసుకోవడం నేరమన్నారు. మైనర్ పిల్లలకు తమ వాహానాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అవగాహానతో వాహానాలు నడపుకోవాలన్నారు.

## నంద్యాల జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్లలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్



**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**

ఎపి ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ్లలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఎస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్టేషన్లు, ఎస్‌డిపిఒ కార్యాలయాలు, హెడ్‌క్వార్టరునందు, జిల్లా పోలీసు కార్యాలయ పరిసరాలు, మోటార్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధవిభాగం, కాన్ఫరెన్స్ హాలు పరిసరాలు, డిసిఆర్‌బి స్పెషల్ బ్రాంచ్, పాస్‌పోర్టు కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయంతో పాటు అన్నివిభాగాల నందు సిబ్బంది ్లస్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. పారలు, గునపం చేతపట్టి పిచ్చిమొక్క లను తొలగించారు. చిన్నచిన్న గుంతలను పూడ్చారు. మన ఇల్లులాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రపర చడంలో సహాయపడుతుందని నమ్ముతూ నేటి నుంచి నాతోటివారి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

## శివరాం మృతి పార్టీకి తీరనిలోటు

- వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త శివరాం మృతి పార్టీకి తీరనిలోటని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం వేకువజామున శివరాం మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ప్రదీప్‌రెడ్డి ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మృతిచెందిన శివరాం కుటుంబాన్ని పరామర్శించారు. శివరాంమృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.శివరాం కుటుంబానికి ఎల్లప్పుడూ,అండగా ఉంటామని ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు.వీరివెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,మండల ఉపాధ్యక్షులు భీమయ్య తదితరులు ఉన్నారు.

# నీట్‌యూజి పరీక్షను పకడ్బందీగా నిర్వహించండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త ప్రతినిధి**

మే 4న జరిగే నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)యూజి పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లాకలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నంద్యా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల, బస్టాండు సమీపంలో ఉన్న గవర్నమెంట్ హైస్కూల్, టెక్కెజూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తదితర కళాశాల గదులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిఇఒ జనార్దన్‌రెడ్డి, నీట్ పరిశీలకులు సత్యనారాయణ, ఆర్‌డిఓ విశ్వనాథ్, కలెక్టరు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టరు కళాశాలలోని గదులను పరిశీలిస్తూ మే4న జరిగే నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)యూజి పరీక్ష నిర్వహణ కోసం పరీక్షరాసేవారికి ఏ



ఇబ్బందిలేకుండ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర ఆదేశించారు. జిల్లాలో సుమారు 1,170 మంది విద్యార్థులు నీట్ రాస్తున్న నేపథ్యంలో పిల్లలకు ఇబ్బంది కలుగకుండ అన్ని మౌలిక సదుపాయాలు కలి ్పంచాలని కలెక్టరు ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న ప్రతి కళాశాలలో డెస్కులు శుభ్రంగా ఉంచడంతో పాటు ఒక్కో విద్యార్థికి ఒక్కో డెస్క్ కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌సరఫరాకు అంతరాయం లేకుండ అవసరమైన విద్యుత్‌తో పాటు, ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపరీక్షా కేంద్రంలో కూల్ వాటర్‌ను తప్పనిసరిగా ఉంచాలన్నారు. బాలికలకు, బాలురకు వేరువేరుగా టాయిలెట్లు ఉండాలని సూచించారు. వికలాంగ అభ్యర్థులకు అనువైన పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడంతో పాటు వీల్‌చైర్లను కూడ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రతిపరీక్షా కేంద్రంలో గోడగడియారాలను ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు త్వరగా హాజరయ్యే విద్యార్థులకు బిస్కెట్స్ ఏర్పాటుచేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే

- రైతులకు గిట్టుబాటు ధరతో జొన్న కొనుగోలు : ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**గడివేముల, ఏప్రిల్19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని రైతు భరోసా కేంద్రంలో శనివారంనాడు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి జొన్న కొనుగోలను కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతుల నుంచి ఎకరాకు 20 క్వింటాళ్లు చొప్పున జొన్న కొనుగోలు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.3371 ప్రకారం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే సాగునీరు, తాగునీరు అందేలా అలగనూరు రిజర్వాయర్‌కు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. నాబార్డు కింద గడివేముల నుంచి కొరపోలూరు వరకు రోడ్డు మంజూరయ్యిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా గడివేముల ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి బైపాస్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామన్నారు. అనంతరం సబ్సిడీ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ రవణమ్మ, సివిల్ సప్లై డీఎం రాజునాయక్, తహసీల్దార్ వెంకటరమణ, మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, వడ్డు లక్ష్మిదేవి, వడ్డు ప్రశాంతి, సుభద్రమ్మ, ఉండుట్ల సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, ఐటీడీపీ పాణ్యం వైస్ ప్రెసిడెంట్ బీవీఎన్ రాజు, సఫీ, రఫీ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి క్షేత్రం

**బేతంచెర్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేసవి కాలం రావడం, విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగియడంతో ఇటు రైతులు, విద్యార్థులు వారి వారి మొక్కులను తీర్చుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే స్వామిఅమ్మవార్లకు భక్తులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. దేవాదాయశాఖ ఉపకమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరిగింది.

**సాంప్రదాయ దుస్తులు ధరిస్తేనే అంతరాలయ ప్రవేశం :** మద్దిలేటిస్వామి అంతరాలయానికి ప్రవేశించాలనే భక్తులు తప్పనిసరిగా సాంప్రదాయ దుస్తులైన చొక్కా, పంచ, టవల్ పురుషులు ధరించాలని అలాగే మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరిస్తేనే అంతరాలయ ప్రవేశం ఉంటుందన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించి సహకరించాలని దేవాదాయశాఖ ఉపకమిషనర్ మరియు ఆలయ ఈవో రామాంజనేయులు భక్తులను కోరారు.



# అహోబిలంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ నిర్వహించిన అటవీశాఖ

**రుద్రవరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

నంద్యాల అటవీ టైగర ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్‌మీనా ఆదేశాలమేరకు సబ్‌డివిజనల్ ఫారెస్టు అధికారి శ్రీనివాసులురెడ్డి సూచనల మేరకు రుద్రవరం అటవీక్షేత్రాధికారి శ్రీపతినాయుడు ఆధ్వర్యంలో మూడవ శనివారం సందర్భంగా సిబ్బందితో కలిసి భక్తుల సమన్వయంతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఎగువ అహోబిలం, భార్గవనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లోను, భవనాశి వంక వద్ద స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్‌ను



శుభ్రం చేశారు. అనంతరం రుద్రవరం రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడాలని, వన్యప్రాణులను రక్షించుకోవాలని, జీవవైవిధ్యమును పెంపొందించుకోవాలని దేవాలయానికి వచ్చిన భక్తులకు అవగాహన కల్పించారు. రోడ్లపై కోతులకు పండ్లు, ఆహారపదార్థాలు వేయకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి మురు ్జావలి, రేంజ్ సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసులురెడ్డి, మక్తార్‌బాష, ఆర్ఇ రాణెమ్మ, టి.రామక్రిష్ణ, ఫారెస్ట్‌బీట్ ఆఫీసర్లు బి.నగేష్, ఉశేనయ్య మదన్‌గోపాల్, సుభాష్, నరసింహారెడ్డి, జేమ్స్‌పాల్, ప్రొటెక్షన్ వాచర్లు, స్వచ్ఛసేవకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛదివాస్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి..

**- కోసిగిలో రోడ్లు, వీధులు శుభ్రం చేసిన టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..**

**కోసిగి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛదివస్‌ను ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో నిర్వహించాలని మంత్రాలయం నియోజకవర్గటీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు.. శనివారం కోసిగి మేజరు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాఘవేంద్రరెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని మొబైల్ షాప్‌ల వద్ద నుండి చెత్తను సేకరించారు..అలాగే తేరు బజారులో నెలకున్న చెత్తా చెదారాన్ని మండల అధికారులు, ఎస్ఐ, నాయకులతో కలసి రాఘవేంద్రరెడ్డి పరిశుభ్రం చేసారు..స్వయానారాఘవేంద్రరెడ్డి చెలికి పారపట్టి చెత్తను తొలగించారు.. అంతకు ముందు అందరితో కలసి ర్యాలీ నిర్వహించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం జరుగుతున ్న స్వచ్ఛంధ్ర-స్వచ్ఛా దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు.. ముఖ్యంగాపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను సేకరించి శుభ్రం చేయాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలుతీసుకోవాలన్నారు.. అలాగే ప్రజలు కూడ ఈ స్వరా ్ణంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని తమవంతు చేయూతను అందించాలన్నారు.. ముఖ్యంగా ఇంటి లోపల మాత్రమే కాకుండా ఇరుగు, పొరుగు పరిసరాలను కూడా శుభ్రం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన తెలిపారు.. అంతేకాకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో



ఎస్ఐహనుమంతరెడ్డి, నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణ, జ్ఞానేష్, వక్రాణి వెంకటేశ్వర్లు, హోళగుంద కోసిగయ్య, మాణిక్యరాజు, జక్కనిగేని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, చింతలగేని నర్సారెడ్డి, అరివిల్లి వీరేష్, నాడిగేని తాయన్న, తదితరులు పాల్గొన్నారు..

## యల్.కొట్టాలలో క్షణికావేశంలో తల్లి ఆత్మహత్య

**-తనతో పాటు కుమార్తెలకు పేడరంగును త్రాపించిన తల్లి.. కోలుకుంటున్న చిన్నారులు,తల్లి మృతి..**





**వెల్దుర్తి,ఏప్రిల్19,ప్రభాతవార్త :** మండలంలోని యల్.కొట్టాల గ్రామంలో ఓ తల్లి ఆత్మహత్య యత్నానికి పాల్పడి చిన్నారులైన తన కుమార్తెలకు సైతం పేడరంగు పానీయాన్ని త్రాపిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ఓర్వకల్లు మండలం కాల్వ హుసేనాపురం గ్రామానికి చెందిన సుభాషిణిని వెల్దుర్తి మండలం యల్.నగరం గ్రామపంచాయతీ యల్.కొట్టాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు ఇచ్చి పెద్దలు వివాహం చేశారు.వీరికి ఇద్దరు కుమార్తెలు సంతానం అయ్యారు.పెద్దకుమార్తె మన్యశ్రీ ,చిన్న కుమార్తె విలక్షణలు గోవర్ధనగిరి ప్రైవేట్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నారు.సుభాషిణి గృహిణిగా ఉంటూ భర్త వెంకటేశ్వర్లుతో అన్యోన్యంగా ఉండేదని సుభాషిణి తండ్రి సుబ్బరాయుడు తెలిపారు.అయితే తమ కుమార్తెకు కోపం ఎక్కువ అని పిల్లలపై కోపం చూపేదన్నారు.ఈదే క్రమంలో మీరు అల్లరి మానుకోకపోతే నేను చనిపోతానని క్షణికావేశంలో పసుపు నీళ్లలో పేడరంగును కలుపుకొని తను త్రాగి,ఇంట్లో ఉన్న స్వీట్లలో సైతం ఆ పేడరంగును కలిపింది.దీంతో ఆ మిఠాయిలు తిన్న చిన్నారులు అపస్మారకస్థితికి చేరుకున్నారు.పరిస్థితి గమనించిన కుటుంబసభ్యులు వారిని వెల్దుర్తి సిహెచ్‌సికి 108 అంబులెన్స్‌లో తీసుకురాగా వైద్యులు వైద్యపరీక్షలు చేసి అప్పటికే సుభాషిణి(26) మరణించినట్లు తెలిపారు.అపస్మారక స్థితిలో ఉన్న చిన్నారులను మెరుగైన వైద్యసేవలకై అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆ చిన్నారులు కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.మృతురాలి తండ్రి సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఖైదీలు మంచి నడవడికను అలవర్చుకోవాలి

- సబ్ జైలును తనిఖీ చేసిన జడ్జి



**ఆదోనిలీగల్, ఏప్రిల్19, ప్రభాతవార్త;** ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ అన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని సబ్‌జైలును జడ్జి తనిఖీ చేశారు. సబ్ జైలులోని ఖైదీల వివరాలను, వారికి అందుతున్న సేవలను జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. క్షణికావేశంలో తప్పులు చేయరాదన్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడడానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. అనంతరం ఖైదీల హాజరు పట్టికను, వంట గదులను పరిశీలించి, ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత మండల న్యాయసేవాధికార సంస్థ వారిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక కారాగార సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, న్యాయవాదులు ఆనంద్, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగురాయుళ్లు అరెస్టు రూ.. 4లక్షలుసీజ్..



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 19,ప్రభాతవార్త** వ్యాపార వాణిజ్య ప్రకటనలు చూసి డబ్బులమీద అశతోనో ఒకటికి రెండు వస్తాయి కదా అంటు క్రికెట్‌బెట్టింగులు ఇతర దురలవాట్లకు పోయి అప్పుల పాలు అయి అత్మహత్యలు చేసుకుని కన్నబిడ్డలకు కట్టుకున్న బార్యలకు శోఖమును మిగిల్చవద్దని అళ్లగడ్డ డియస్‌పి ప్రమోద్ కోరారు.శనివారము కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టణంలోని గాందీనగరు బార్గవ్ లార్జీ వెల్లు రస్తాలో ఉన్న బహిరంగ ప్రదేశం నందు అరుగురు వ్యక్తులు ఐపియల్ లో బెట్టింగు అన్‌లైన్ నందు బెటింగు అడుతూ ఉండగా సిఐ హనుమంతునాయక్,యస్ఐ మల్లికార్జునరెడ్డి మరియు సిబ్బంది ఎంతో చాకచక్యము శనివారము సాయంత్రము 3.30నిమిషాలకు రైడ్ చేసి అరుమందిని అరెస్టు చేశారని చెప్పారు. వారిలో ఒకరు ఏజెంటుకు ఉన్నాడని చెప్పారు. వారిలో వడ్డే ఓబులపు రాజారెడ్డి మాలే సురేస్‌బాబు, సురసరవినోద్‌కుమారు జట్టంగి సునీలురాజు చాకలి మద్దిలేటిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 410000నగదు, 7 సోల్ ఫోన్‌లు స్వాదీము చేసుకున్నామని చెప్పారు. బెటింగులో మొత్తం 11 మంది ఉన్నారని మిగతా 5మంది కోసం వెతుకుతున్నాని వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలోసిఐ హనుమంతునాయక్, యస్ఐ మల్లికార్జునరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.